# చలపాక నానీలు



చలపాక ప్రకాష్

# చలపాక నానీలు

చలపాక ప్రకాష్

ప్రచురణ:

రమ్యభారతి

విజయవాడ-520 012

**chalapaka naanilu**

(short poeams)

by

**chalapaka prakash**

cell no.09247475975

Dec **2011**

Copies: 1000

© **Author**

Price. **Rs.30/-**

Cover Design: **Kala Sagar**
Arts & cartoons: **AVM**

For Copies:-
**Ch. Krishna priya**
**1-4/3-36, Sanjay Gandhi Colony**
**Vidyadhara puram,**
**VIJAYAWADA- 520012**
**&**
**''Visalandra Book House" All Branches**

Printed at: **Vaasu Offset printers** vja-2

# <u>అంకితం</u>

"కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ" నుండి

నాకు ఫెలోషిప్ రావడానికి  కారణమైన

## నానీల కుటుంబానికి

ప్రేమతో...

- చలపాక ప్రకాష్



# చలనశీల రేకులు - చలపాక నానీలు

## - డా॥ ఎన్.గోపి

ప్రసిద్ధ కవి, సాహితీ విమర్శకులు.

**నా**నీ ప్రక్రియ పరివ్యాప్తికి కృషి చేసిన సహృదయుల్లో చలపాక ప్రకాశ్ ముఖ్యుడు.  1998లో నానీల ఆవిర్భావం జరిగితే ఓ ఆరేళ్ళలోనే అంటే 2004 లోనే ఆయన నానీలపైన ఆంధ్రప్రభలో వ్యాసాలు రాశాడు.  నానీల తొలినాళ్ళ కవి సోమేపల్లి వెంకటసుబ్బయ్యగారి ప్రేరణతో పత్రికా ప్రకటననిచ్చి నానీల సంకలనం వెయ్యటానికి నడుం బిగించాడు కూడా.  కారణాంతరాల వల్ల అది జరగలేదు.

చలపాకతో నా పరిచయం 'మో' పదవీ విరమణ సందర్భంగా 2000 సం॥లో విజయవాడలో జరిగిన గ్రంథావిష్కరణ సభలో. అప్పుడాయన 'విజేత' పత్రికకు రాస్తుండేవాడు.  'ఆంధ్రప్రభ'లో రాసిన వ్యాసాలను "నవ్యకవితా రూపం- నానీలు" పేరిట పుస్తకరూపంలో తెచ్చాడు. దానిని విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నేనే ఆవిష్కరించడం ఓ మధురస్మృతి. చలపాక తాను స్థాపించి సంపాదకత్వం వహిస్తున్న 'రమ్యభారతి' త్రైమాస పత్రికలో నానీ కవులకు విశేష ప్రాధాన్యమిచ్చాడు, ఇంకా ఇస్తున్నాడు.  నానీల కోసం చలపాక చేసిన పరిశ్రమకు భారత ప్రభుత్వానికి చెందిన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ వారి ఫెలోషిప్‌ను సంపాదించడం ఒక పరాకాష్ట. రెండేళ్ళ ఈ ఫెలోషిప్ కాల పరిశోధనలో నానీ ప్రక్రియ ఆవిర్భావ వికాసాలు,

వాదోపవాదాలను గురించి ఓ బృహద్గ్రంథమే రచించాడు. అది తొందరలో ముద్రణకు వెళ్లనుంది.

ఇంతటి నానీల నేపథ్యమున్న ప్రముఖ పాత్రికేయుడూ, రచయితా, కవీ అయిన ప్రకాశ్ ఇప్పటికైనా తానే స్వయంగా నానీల కవిగా వ్యక్తం కావడం ఎంతో సంతోషించ దగిన విషయం. ఆలస్యం అనిపించ వచ్చు గాని అమృతాన్ని పండించాడు ప్రకాశ్.

అసంఖ్యాకంగా నానీలను చూసిన చలపాక మంచి నానీలు రాస్తాడని కొత్తగా చెప్పేదేముంది? ఈ నానీ చూడండి.

**బాణముంది**

**ఎక్కుపెడదామంటే**

**వంగదేమి**

**ఇంద్రధనుస్సు!**

ఇంద్రధనుస్సు అప్పటికే వొంగి ఉంది. ఇంకా వొంగాలని కవి ఆశ. ఇంతకు ఎక్కుపెడదామనుకుంటున్న బాణం ఏమిటి? కవిత్వమే. ఒక మనోహరమైన భావచిత్రాన్ని వొదిలాడు చలపాక ఈ నానీలో.

ప్రకాశ్‌లో కొన్ని నానీలు కార్టూన్లలా చురుక్కుమని పిస్తాయి. వ్యంగ్యం అతని ప్రవృత్తిలోనే ఉంది.

**ప్రత్యర్థులిద్దరూ**

**తిరుమలకే**

**గెలుపెందుకో చిత్రం**

**ఒక్కరికే**

దేవుడు అందరికీ ఉంటాడు అనేది ఓ చురక. నానీలు ముక్తకాలు, అంటే ముత్యాలు. పూర్వాపర సంబంధ రహితమైన ముక్తకాలు తేనెటీగల్లాంటివి. వాటిలో కొండీతోపాటు తేనె కూడా వుంటుంది.



చలపాక నానీలు చాలా వరకు ఇలాంటివే.

ఉన్నవి కొన్ని, అనేక నానీలను ఉదాహరించి బుట్టలోని పండ్లు ఖాళీ చెయ్యడం ఉచితం కాదు. ఒక నానీ మాత్రం మీ దృష్టికి తేకుండా ఉండలేకపోతున్నాను.

**ఆ పొలం**

**ఒక్కడిదే కావొచ్చు**

**అందులో పండిన**

**అన్నం అందరికీ**

సర్వేజనాః సుఖినోభవంతు అంటే ఇదే. విశ్వశ్రేయః కావ్యం అనే స్ఫూర్తితో నానీల కవిత్వం రాసిన చలపాక ప్రకాశ్‌కు నా హృదయ పూర్వక అభినందనలు.★



# శుభాభినందన

- సోమేపల్లి వెంకటసుబ్బయ్య
ప్రముఖ కవి, రచయిత

'**నా**నీ'ల ప్రక్రియపై ఇంతకుముందు చలపాక ప్రకాష్ పరిశోధన స్థాయి కృషి చేశారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధీనంలో నానీలపై ఫెలోషిప్ సాధించారు. రాష్ట్రంలోని నానీ కవులందరి రచనలను విభిన్న కోణాలలో అధ్యయనం చేసిన చలపాక ఒక బృహద్గ్రంధాన్ని త్వరలో ప్రచురించనున్నారు. ఇప్పుడు చలపాక ప్రకాష్ స్వయంగా నానీలను పండించారు. ఆచార్య ఎన్. గోపి నానీల విత్తును నాటి దాదాపు పదిహేను సంవత్సరాలు కావస్తోంది. అప్పటి నుండి ఇప్పటిదాకా నానీల రచనలో కూడా అనేక కొత్త కోణాలు చోటు చేసుకున్నాయి. వస్తు స్వీకృతిలో విస్తృతి. శిల్పంలో వైవిధ్యాలను మనం స్పష్టంగా గమనించవచ్చు. ఈ పరిణామాల నేపథ్యంలో నానీలు కొత్తగా రాయడం అంటే అంత సులభమేమీ కాదు. చలపాక వస్తు స్వీకరణ అపూర్వంగా వుంది. ఆధునిక సంక్లిష్ట జీవితాన్ని, సమాజాన్ని వస్తువుగా గ్రహించి సరికొత్త కోణంలో నానీలు రాశారు.

**"పువ్వు సువాసన**
**పంచుతోంది**



**రక్తం పంచడానికి**
**మనసు జంకుతోంది"**

మారిపోయిన మానవ అనుబంధాలకు అచ్చం అద్దం పట్టే నానీ ఇది.

**"అక్కున చేర్చుకునేది**
**ఒకప్పుడు తల్లి**
**నేడు**
**వృద్ధాశ్రమం"**

**"ఎన్ని 'జాతి' రాళ్లు**
**ధరించినా**
**నిజమైన మానవత్వమే**
**నిత్యం మెరిసేది"**

సమకాలీన సమాజం కోల్పోతున్న విలువల కోసం తపన పడే స్థితి ఈ నానీల్లో కన్పిస్తోంది.

**'సీతా'కోక' లో**
**ఉంది గాని**
**పాపం లేనిదల్లా**
**హీరోయిన్‌కే**

వలువలే లేనప్పుడు ఇక సమాజంలో విలువలెలా వుంటాయి... ప్చ్...!

**"సొప్పువేరు**
**హార్డువేరు**
**వీటి రాక**
**'వేరు' సంస్కృతికి ప్రతీక"**

**"ఆస్తి' అంతస్తుల్లోనే**

**ప్రధముడు**

**ఆత్మ సంతృప్తిలో**

**అధముడు"**

**"కుటుంబమంతా**

**ఇప్పుడు ఆఫీసుల్లోనే !**

**ఇక ఇళ్లనిండా**

**శూన్యమే"**

**"వెరీగుడ్' అంది**

**టీచరు**

**ఆకలితో వున్న నోరు**

**'గుడ్డు' కోసం వెతికింది**

లాంటి నానీలు మనసును ఆకట్టుకొనే నానీల్లో 'మచ్చుకు' కొన్ని మాత్రమే. ఎ.వి.యమ్ గారి వ్యంగ్య చిత్రాలు ఈ పుస్తకానికి మరింత శోభను పెంచుతున్నాయి. చలపాకకు హృదయపూర్వక శుభాభినందనలు.★



# కృతజ్ఞతలు

**ఈ** నానీల సంపుటికి ముందుమాట రాసి, నానీల కవిగా, విమర్శకునిగా నాకు అమితమైన ప్రోత్సాహాన్నిచ్చిన ప్రఖ్యాత కవి, సాహితీ విమర్శకులు **డా॥ ఎన్.గోపి** గారికి...

ప్రముఖ కవి, రచయిత **సోమేపల్లి వెంకటసుబ్బయ్య** గారికి...

నాకు నానీలుపై ఆశక్తి కలిగేందుకు పరోక్ష కారకులైన **ఎస్.ఆర్.భల్లం** గారికి...

ఈ నానీలను ప్రచురించి ప్రోత్సహించిన మల్లెపందిరి, సాహితీ కిరణం, ఆకాశిక్, ముంబాయి వన్, నేటినిజం, విశాలాక్షి, చినుకు, ఆంధ్రభూమి, నెలవంక– నెమలీక, భావతరంగిణి పత్రికల **సంపాదకులకు...**

ముఖచిత్ర రూపశిల్పి **కళాసాగర్**గారికి..

నన్ను ప్రోత్సహిస్తున్న మరెందరో **మిత్రులకు,**

**సాహితీ మిత్రులకు...**

**కుటుంబ సభ్యులకు....**

ఈ సందర్భంగా నా హృదయపూర్వక **కృతజ్ఞతలు** తెల్పుకుంటున్నాను.


మీ

**– చలపాక ప్రకాష్**

పి.బి.నెం. 5,

విజయవాడ– 520 001

సెల్ నెం. 9247475975

Email:Chalapaka_prakash@yahoo.co.in

chalapaka@gmail.com

బాణముంది!
ఎక్కుపెడదామంటే-
వంగదేమీ
ఇంద్రధనుస్సు



కవిత్వం
అక్షరాల వల వేసింది
భావం
పావురాల్లా ఎగిరింది



'వల'లో పడ్డాయి
అన్ని దేశాలు
ఇంటర్‌నెట్ అంటే
తెలిసొచ్చిందా?







ఆ పొలం
ఒక్కడిదే కావొచ్చు
అందులో పండిన
అన్నం అందరికి



ప్రత్యర్థులిద్దరూ మొక్కుతో
తిరుమలకే!
గెలుపెందుకో చిత్రం
ఒక్కరికే!



ఎన్నిసార్లు కొట్టానో
కొబ్బరికాయ!
పిలకే
చేతికొస్తోంది



అప్పుడు డాక్టరు
కడుపు కోసాడు
ఇప్పుడా కొరత
కొడుకు తీరుస్తున్నాడు



గంగ స్థానమెప్పుడూ
నెత్తిమీదనే!
ఇళ్ళపై
వాటర్‌ట్యాంక్ లాగ




పెరిగిన డబ్బుకి
రెక్కలొచ్చాయి!
విమాన ప్రయాణం
అంటే అదే!






పెళ్ళా, చావా?
రెండిటి భోజనాలకీ
ఒకే రకం
క్యాటరింగ్




కత్తెర్ని మూలపడేసి
చూస్తున్నారు
సెన్సర్‌బోర్డు
సభ్యులు



ఎంత తేనె
తాగిందో 'ప్రేమ'!
ఎన్ని తరాలైనా
తియ్యగానే ఉంటోంది!



అతడు ఆస్తీ అంతస్థులోనే
ప్రథముడు!
ఆత్మసంతృప్తిలో-
అధముడు!



తెల్లవెంట్రుకని
పెరికి పారెయ్యకు!
అదొక
అనుభవాల సంకేతం!




కాకీ కోకిలలు
ఒక్కటైనాయి
రెండు పార్టీల
విలీనం వల్ల







పువ్వు సువాసన
పంచుతోంది!
రక్తం పంచడానికి
మనసు జంకుతోంది



ప్రశ్నార్థక మొఖం
బిగించావేం?
ఓహో! సీరియస్ కవిత
చదివినట్టున్నావ్



వాళ్ళ మనసెంతో
పలచన!
అందుకే- నానీలంటే
అంత చులకన



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=577**